ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -92 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 13 జులై 2025

# మరోసారి ఢిల్లీకి..!

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

**కేంద్రమంత్రులతో భేటీలు**

**రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ**

**ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక**



అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, మిగతాది 2లో...

## చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

**న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఇదే ఛాన్స్**

**నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్**



హైదరాబాద్,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు మిగతాది 2లో...

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

**తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన**

**మీడియాతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**




## ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

**రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ భారత్ చిత్రపటాన్ని బహూకరించిన మాధవ్**

**చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడమంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లేనన్న తెలంగాణ బీజేపీ**




## కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...

**కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!**

**మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థిని**

**తమ హాస్టల్ కు వస్తే కౌన్సెలింగ్ ఇస్తానన్న విద్యార్థి**

**కూల్ డ్రింకులో మత్తుమందు..**

**స్పృహ కోల్పోయిన విద్యార్థినిపై అత్యాచారం**

**నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు**




## 'స్వచ్ఛసర్వేక్షణ్' అవార్డులు...

- విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు
- ఈ ఏడాది అవార్డులు ప్రకటించిన కేంద్రం
- విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి,
- రాజమండ్రి నగరాలకు అవార్డులు
- పరిశుభ్రత అంశంలో అవార్డులు




## టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

**వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం**

**నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి**

**టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**




## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

**మరోమారు హాజరవుతానంటూ సమాచారం**



అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- మిగతాది 2లో...

## సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతాం

**వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన**




# నిరసనలు తెలిపినా అక్రమ కేసులు

**రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోందన్న జగన్**

**20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్**

**సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు**



అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. మిగతాది 2లో...

## మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం

**రప్పా రప్పా నరుకుతాననడం కాదు**

**కనుసైగలతోనే పని అయిపోయావాల్సిందే**

**కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో కేసు**



# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ–లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ– తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

--------

# టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

### టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

తిరుమల,,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు.



వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు– మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

# మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం

### రప్పా రప్పా నరుకుతాననడం కాదు
### కనుసైగలతోనే పని అయిపోయావాల్సందే
### కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు

అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
రప్పా రప్పా అని నరుకుతామని అరవడం కాదని, కనుసైగతోనే పని అయి పోవాలంటూ వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కృష్ణాజిల్లాలో వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు తప్పులు చేసిన వాళ్లను నరికేద్దామంటూ కార్యకర్తల్ని రెచ్చగొట్టారు. కూటమి నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటామంటూ పరోక్షంగా హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నానిపై కృష్ణా జిల్లా



అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీ–డీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ–డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం కార్యక్రమాల్లో మాజీ మంత్రి పేర్ని నాని (ఊ÷ ఃషుస ।స కశ) వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లోకేష్ రెడ్ బుక్ అంటే.. మీరు రప్పా రప్పా అంటు–న్నారు.. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలే తప్ప.. రప్పా రప్పా అని అనటం కాదు.. అంటూ కార్యకర్తలకు సూచించారు. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మరోసారి ఢిల్లీకి..!

(మొదటి పేజీ తరువాయి)
సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.
జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



# కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...
## కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!
### నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు

**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్–కలకత్తా (ఐఐఎం–కలకత్తా) విద్యార్థినిపై అదే విద్యాసంస్థకు చెందిన ఓ విద్యార్థి అత్యాచారం చేశాడు. బాయ్స్ హాస్టల్ లో అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు హరిదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయగా, దాని ఆధారంగా నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటోంది. అయితే, మానసిక సమస్యలకు కౌన్సెలింగ్ ఇస్తానని ఆ యువకుడు సదరు బాధితురాలిని తమ హాస్టల్‌కు ఆహ్వానించాడు. అక్కడ ఆమెకు మత్తు కలిపిన పానీయం ఇవ్వడంతో ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు గుర్తించింది. ఈ విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితుడు బెదిరించినట్లు కూడా ఆమె ఆరోపించారు. నిందితుడైన విద్యార్థిని శుక్రవారం రాత్రే అదుపులోకి తీసుకుని, శనివారం లాంఛనంగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవలే కోల్‌కతాలోని ఓ లా కాలేజీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన తర్వాత ఈ సంఘటన వెలుగులోకి రావడం గమనార్హం.

# సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)
విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు
### మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

విశాఖపట్టణం,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు–, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్–లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు–, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విలేకరులతో అన్నారు.

# ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన అఖండ్ భారత్ చిత్రపటంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఈరోజు కౌంటర్ ట్వీట్ చేసింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ్ భారత్ చిత్రపటాన్ని మాధవ్ బహూకరించారు. ఈ చర్యతో 'ఎక్స్' వేదికగా జరుగుతున్న విమర్శలకు తెలంగాణ బీజేపీ గట్టిగా బదులిచ్చింది.అఖండ భారతావని యొక్క అమోఘమైన చరిత్రను తెలియజేసే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అనేది కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంటుందని తెలంగాణ బీజేపీ తన ట్వీట్‌లో పేర్కొంది.మాధవ్ ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి అభినందనలు తెలియజేశారని, భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఒక చిత్రపటాన్ని అందజేసి తమ ఆప్యాయతను, సోదర భావాన్ని, తెలంగాణ పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఆ పార్టీ తెలిపింది."తెలుగు ఐక్యతపై రాజకీయ గీతలు గీసేవారు చరిత్ర ముందు లొంగిపోక తప్పదు" అంటూ మాధవ్ తన ట్వీట్‌ను ప్రారంభించారు. ఓట్ల కోసం ఫోటోల్లో గీతలు గీసి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు."నేను ఒక జాతీయవాదిని. ఒక గర్వించదగిన తెలుగువాడిని. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో, శాసనాల్లో చురుకుగా పనిచేశాను. తెలంగాణ పట్ల, ఆ గొప్ప సంస్కృతి పట్ల నాకు ఉన్న ప్రేమ, గౌరవం రాజకీయ విమర్శలకు అతీతం. రజాకార్లను పొగిడే, నిజాం వారసుల ముందు తల వంచిన వారికి, తెలంగాణ ప్రజల హృదయాలలో ప్రతిఫలించే సంస్కృతి, జాతీయత, సమానత్వం అనే విలువలు ఎప్పటికీ అర్థం కావు. నాకు సోదర తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని ఎవరూ తగ్గించలేరు, మార్చలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

# 'స్వచ్ఛసర్వేక్షణ్' అవార్డులు...

అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతాం

అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు."కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులన రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# నిరసనలు తెలిపినా అక్రమ కేసులు

(మొదటి పేజీ తరువాయి)
చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# ఏడిఐపి, ద్వారా వికలాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ.



**పాణ్యం ప్రతినిధి,12జులై( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** స్థానిక నియోజకవర్గంలో జులై 15వ తారీకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మ ఆధ్వర్యంలో పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో వికలాంగులకు మరియు వృద్ధులకు అసెస్మెంట్ క్యాంపులు ఏ డి ఐ పి పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు పంపిణీ జరుగుతుంది. ఈ అవకాశాన్ని కల్లూరు మండలంలోని ప్రజలు మరియు కార్యకర్తలు అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మనవి చేస్తున్నాం. ఇందు కొరకు రేషన్ కార్డు ఆధార్ కార్డు వికలాంగుల సదరం సర్టిఫికెట్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవి తీసుకొని పాణ్యం మండల పరిషత్ కార్యాలయానికి జులై 15 తారీకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపల వచ్చి చూపించుకోవాల్సిందిగా కోరుచున్నాం. మాజీ కల్లూర్ సింగిల్ విండో అధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి , 30వ వార్డు కార్పొరేటర్ కె జయరాముడు , కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన ఫౌండేషన్ అధ్యక్షులు కేశవ నారాయణ బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ నంబర్ మధుసూదన్ , 37 వార్డ్ సాహెల్ , కురువ సంఘం నాయకులు ఎంకే మహేంద్ర , సిజి శివయ్య , కొంగనపాడు కృష్ణారెడ్డి,మొదలైన వారు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.



**కర్నూలు ప్రతినిధి జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**



రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు, ప్రతినిధి జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**



నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వబుగ్గ బుగ్గ రామేశ్వరం పుణ్యక్షేత్రంలో చోరీ

**ఓర్వకలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 12)**





ఓర్వకల్లు మండలం బుగ్గ రామేశ్వరం పుణ్యక్షేత్రంలో చోరీ సంఘటన కలకలం రేపింది శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాస్క్ వేసుకున్న ఇద్దరు యువకులు ఆలయంలోకి ప్రవేశించి, హుండీ నుంచి రూ, 15000 రూపాయలు దొంగలించారు, సీసీటీవీ ఫుటే జీలో దొంగతనాలు పాల్పడిన సంఘటన మొత్తం రికార్డు అయింది, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు సిసి టీవీ ఫుటేజీ ఆధారంగా దొంగల గుర్తింపు లకు ప్రయత్నాలు చేస్తున్నారు

# క్షేత్ర స్థాయిలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల తనిఖీ చేపట్టాలి

## ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

## రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి నాయకుల వినతి

**కర్నూలు ప్రతినిధి జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**



ఆర్టీఈ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పగడాల ఆనంద్ బాబు, ఎద్దుపెంట అంజి, బాలక్రిష్ణ వాల్మీకి, ఎం హరి క్రిష్ణ, కిరణ్ కుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ కోరారు. స్థానిక కర్నూలు నగరంలోని డిఈఓ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిఈఓను కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ -2009 నిబంధనలను అనుగుణంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో 25% ఉచిత విద్య అమలులో నిర్లక్ష్యం వహించిన మండల విద్యా శాఖ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల జెఏసి నేతలు కోరారు. కర్నూలు, కల్లూరు మండలాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, అనుమతులు లేని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సినటు వంటి మండల విద్యాశాఖ అధికారులు అనుమతులు లేని పాఠశాల వివరాలు మా దృష్టికి రాలేదని చెబుతున్నారని, కల్లూరు మండల పరిధిలో 6 పాఠశాలలు, కర్నూలు మండల పరిధిలో 4 పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నరని, అలాగే మరి కొన్ని పాఠశాలలు కేవలం 1 నుండి 7 తరగతులు వరకు మాత్రమే అనుమతులు తీసుకొని 10వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారని డిఇఓ గారికి ఫిర్యాదు చేశారు. ప్రవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా జీఓ నెంబర్: 1, 99 లను ఉల్లంఘిస్తూ ఒలంపియాడ్, టెక్నో, మేడి ఎయిమ్స్ పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలను అంగళ్లుగా మారుస్తూ నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, బెల్ట్, టై, స్పోర్ట్స్ డ్రస్సులు, బూట్లు, వాటర్ బాటిల్ తో సహా విక్రయిస్తున్నారని, గాలి వెలుతురు లేనటువంటి ఇరుకు గదులలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, పాఠశాలల్లో కనీసం సురక్షితమైన త్రాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని, విద్యార్థులు ఆడుకోవడానికి సరైన క్రీడా మైదానం అందుబాటులో లేవని, వేల రూపాయలు ఫీజులు దండు కుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు టీచర్ల నియామకంలో పూర్తి స్థాయి నిర్లక్ష్యం చేస్తూ, అర్హత లేని వారి చేత విద్యా బోధన చేయిస్తున్నారని, చాలా ప్రైవేట్ స్కూల్స్ ఫైర్ అనుమతులు, రెన్యువల్స్ లేకుండానే నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం పాత బస్సులు కాలం చెల్లిన బస్సులు, ఫిట్ నెస్ లేని బస్సులు వినియోగించడం వల్ల ఉమ్మడి జిల్లాలో నిత్యం స్కూలు బస్సుల ప్రమాదాలు జరిగి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని డిఇఓ కు వివరించారు. క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల తనిఖీ చేపట్టాలని, నిబంధన విరుద్ధంగా ఉన్నటువంటి పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించండి..

## పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేయండి - ఆప్టా

**అమరావతి:-ప్రతినిధి జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటి పోయింది. కూటమి నేతలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి మరియు వెంటనే పి ఆర్ సి కమిటీ ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ను ప్రకటించాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశారు. ప్రస్తుతం రాష్ట్రము లో ఉన్న ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు సంబంధించిన కరువు భత్యం సుమారు నాలుగు పాత బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి వాటిలో కొన్నిటిని ఐన మంజూరు చేయవలసిన అవసరం ఉంది అని ఆప్తా నాయకులు కోరారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరియు కొత్త ప్రభుత్వం వెసులుబాటు కొరకు ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘాలు మౌనంగా ఉన్నాయి, కాలం గడిచి పోయే కొద్ది ఉద్యోగ మరియు ఉపాధ్యాయులలో అసహనం పెరిగి పోతుంది. అది ఉద్యమ బాట పట్టే లోగా న్యాయంగా ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు చెల్లించ వలసిన పాత పి ఆర్ సి బకాయిలు,సుమారు మూడు సంవత్సరాల కాలం నుండి చెల్లించ వలసిన సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలి అని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) నాయకులు కోరారు. గత ప్రభుత్వం లో నియమించ బడిన పి ఆర్ సి ఛైర్మన్ రాజీనామా చేశారు. ఆ స్థానంలో కొత్త ఛైర్మన్ ను నియమించి పి ఆర్ సి ని ముందుకు నడిపించ వలసిన అవసరం ఉందని ఆ దిశ గా చర్యలు తీసుకోవాలని గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఉప ముఖ్య మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి లేఖ ద్వారా ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు డిమాండ్ చేశారు.

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పల్లెనిద్ర





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 12)**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు. అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను





కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నది లో ముగ్గురు యువకులు గల్లంతు

## గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**మంత్రాలయం: :-ప్రతినిధి జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు కర్నాటక నుండి వచ్చిన యువకులు పవిత్ర తుంగభద్ర నది లో పుణ్య స్నానాలు చేసేందుకు వెళ్లి గల్లంతు అయిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, తోటి స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం కర్నాటక లో హాసన్ జిల్లా జాగాలి గ్రామానికి చెందిన ఏడుగురు స్నేహితులు రాఘవేంద్ర స్వామి ని దర్శించుకునేందుకు శనివారం రాత్రి వచ్చారు. ఉదయం దర్శించుకున్నారు. అయితే సాయంత్రం స్నానాలు చేసేందుకు తుంగభద్ర నది లో దిగారు. ఇందులో సచిన్ (19),ప్రమోద్ (19),అజిత్( 20)లు స్నానాలు చేస్తు ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. రంగనాథ్ అనే యువకుడుని భక్తుడు ఒడ్డున కు తీసుకుని వచ్చారు. మిగతా ముగ్గురు ఒడ్డుకు ఉండడం తో ప్రాణాలు మిగిలాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శివాంజులు, గోనేగండ్ల సిఐ గంగాధర్, నందవరం ఎస్సై కేశవ, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య లు గజ ఈతగాలతో పుట్టిలతో గాలింపు చర్యలు చేపట్టారు. దీనికి వర్షం రావడం తో గాలింపు చర్యలకు కొద్దిగా ఆటంకం ఏర్పడింది. వర్షం నిలిచిన తరువాత గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతకు గల్లంతు అయిన యువకుల ఆచూకీ లబించలేదని ఎస్సై శివాంజులు తెలిపారు. సమాచారం తల్లిదండ్రుల కు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మంత్రాలయం తుంగభద్ర నదిలో పుణ్య స్నానాలకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతు%ౌ%.గల్లంతైన వారు కర్ణాటక రాష్ట్రం హాసన్ కి చెందిన అజిత(19), సచిన్(19), ప్రమోద్(19) లు గా గుర్తింపు%ౌ%.స్నేహితులతో కలసి శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనంకు వచ్చిన ఏడుగురు స్నేహితులు .మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.

# పవన్ కళ్యాణ్‌పై ప్రకాశ్ రాజు అక్కసు

## మండిపడ్డ జనసేన నాయకులు



అమరావతి,,జులై 12 (రిపబ్లిక్ న్యూస్)12:హిందీ నేర్చుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పై నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి విరుచుకుపడ్డారు జస్ట్ ఆస్కింగ్ ద్వారా ఈ స్థాయిలో అమ్మకమా అంటూ పవన్ పై మరో మారు విమర్శలు గుప్పించారు. అయితే ప్రకాశ్‌రాజ్‌పై జనసేన కూడా విరుచుకు పడింది. హిందీ గురించే కాదు ఇతర భాషల గురించి మాట్లాడే అర్హత ప్రకాశ్‌రాజ్‌కు లేదని విమర్శించారు. అలా అయితే పలు భాషా సినిమాల్లో ఎందుకు నటిస్తున్నారని మండిపడ్డారు. ప్రకాష్ రాజ్.. ఆయనపై గత కొంత కాలం నుంచి తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ఇలా కూడా అమ్ముడవుతారా? అంటూ ఘాటైన విమర్శలు చేస్తున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ను బాధితులకు అందజేసిన నారాయణఖేడ్ పోలీసులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోనిలినాగలగిద్ద మండలం మోర్గి గ్రామానికి చెందిన సుధాకర్ మొబైల్ ఫోన్ పోయిందని నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేసి ఫిర్యాదును స్వీకరించారు.

లిపట్టణంలోని ర్యాకల్ రోడ్ వద్ద ఉన్న మొబైల్ షాప్లో శనివారం పట్టపగలే ఓ గుర్తుతెలియని వ్యక్తి రూ. 22,000 విలువైన మొబైల్ ఫోన్ను అపహరించి పరారయ్యాడు. షాప్ యజమాని షాఫీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేపట్టి, సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా దొంగను గుర్తించారు. అనంతరం బాధితునికి మొబైల్ను అప్పగించారు. ఘటనపై స్థానికులు పోలీసుల స్పందనను ప్రశంసించారు. కానిస్టేబుల్ కుమ్మరి శ్రీకాంత్ బాధితుడికి ఫోను అందజేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.






# మహానందిలో న్యాయమూర్తి పూజలు

**మహానంది, జూలై 12,( రిపబ్లిక్ న్యూస్):**మహానందిలో న్యాయమూర్తి భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం పూజలు చేశారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# అహంకారం తగ్గని వైకాపా నేతలు

## పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం -మండిపడ్డ ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ళ నారాయణ

అమరావతి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**

గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా చేసినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని

ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ళ నారాయణ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వం అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ఇచ్చారు. మీరు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తూన్నారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్ను కోడితే పని అయిపోవాలి.. తలలు లేచిపోవాలి.. అని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం.. అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించేవిధంగా మాట్లాడాలి. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది.. సీఎం చంద్రబాబు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లో



ప్రొత్సహించరు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తు.. అవినీతి మయంగా, ఆరాచకంగా మార్చారు. గతంలో టీడీపీ నాయకులను, కార్యకర్తలపై దాడులు చేసి, హత్యలు చేశారు. అది మీ సంస్కృతి.. ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పేర్ని నాని మీద బందరులో ఎన్ని అభియోగాలు ఉన్నాయి.. ఎన్ని నేరాలు చేశావ్.. గోడౌన్ లో రేషన్ బియ్యం ఎక్కడికి పోయాయి. రంగనాయకుల గుడి 10 ఎకరాల స్థలానికి ఏమి సమాధానం చెప్తావ్.. బీచ్ పక్కన ఉన్న గుడిసెలను తగలబెట్టారు.. దానికి ఏమి సమాధానం చెప్తావ్.. దమ్ము ఉంటే అక్కడికి వెళ్లి మాట్లాడాలని అన్నారు. పేర్ని నాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ్మిన వారి సత్రానికి చెందిన 1000 గజాల స్థలాన్ని అక్రమించుకున్నారు. పేర్ని నాని తండ్రి పేర్ని విష్ణుమూర్తి ఎనాడూ కూడా హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడలేదు. కానీ, నీ ప్రవర్తన ధోరణీ మీ నాయకుడు మెచ్చుకునే విధంగా ఉంది. హింసను ప్రోత్సాహించి.. పరుష పదజాలంతో వేరే పార్టీ వారిని తిడితే మీ నాయకుడికి ఆనందం.. జగన్ రెడ్డి ఓదార్పు యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ ఏ విధమైన అవంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం యువనాయకులు నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తే అడుగు అడుగునా ఆటంకాలు సృష్టించారు. మేము అధికారంలోకి వస్తే గతంలో కంటే మంచి పాలన సాగిమని చెప్పలే కానీ, బెదిరింపులు మాటలతో ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం వల్ల వచ్చే లాభం ఏమి ఉండదని అన్నారు.

# మహానందిలో రుద్ర, చండీ హెూమాలు



**మహానంది, జూలై 12,( రిపబ్లిక్ న్యూస్):**మహానంది పుణ్యక్షేత్రంలో ఆషాఢ మాసం, విదియ తిథి పురస్కరించుకుని శనివారం రుద్ర హెూమం, చండీ హెూమం వైభవంగా నిర్వహించారు. పలు ప్రాంతాల భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా హెూమం పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో పండితులు స్థానిక యాగశాలలో భక్తుల చేత రుద్ర హెూమం, చండీ హెూమం, మహా మృత్యుంజయ హెూమాలు చేయించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో హెూమాల్లో పాల్గొన్నారు.

# శ్రీ కామేశ్వరీ దేవికి చీర, సారె సమర్పించిన ఆర్యవైశ్య సంఘం మహిళలు

## - మహానందీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు





**మహానంది, జూలై 12,( రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆషాడ మాసం సారె ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు శనివారం సమర్పించారు. నంద్యాల, మహానంది ప్రాంతాలకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం మహిళలు మునగనూరు శ్రీలక్ష్మి, యాడికి శ్రీదేవి, శైలజ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అమ్మవారికి చీరసారే అందించారు. ముందుగా కోలాటాలు, నృత్యాలు, అమ్మవారి నామస్మరణలు చేస్తూ ఆలయానికి వచ్చిన మహిళలకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, పసుపు కుంకుమ, సౌభాగ్య ద్రవ్యాలను అందించి ఒకరికొకరు వాయనం ఇచ్చిపుచ్చుకున్నారు.

# హత్యకేసులో జనసేన నేత

## శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్ -జనసేన నుంచి తొలగిసతూ ఉత్తర్వులు

శ్రీకాళహస్తి,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**

జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతనుఅ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది.

కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చెన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ



సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ క్మంలో జనసన ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేసింది.

# గుడివాడలో ఫ్లెక్సీ ఫైర్

గుడివాడ ,**జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**

గుడివాడలో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ ఫ్లెక్సీ ఫైర్ కన్పించింది. స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ లో శనివారం సాయంత్రం 3గంటలకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ పేరుతో నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక మెయిన్ రోడ్డులోని కుమార్ స్వీట్స్ షాపు పైన టీడీపీ కార్యకర్తల పేరుతో మాజీ మంత్రి కొడాలి నానిపై వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో గుడివాడ రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే రాజకీయాలను వదిలేసి, ఆయన బూట్ పాలిష్ చేస్తూ, కాళ్ళ దగ్గరే పడుంటానని ఛాలెంజ్ చేసిన కొడాలి నాని ఎక్కడ దాక్కున్నా బయటకు రావాలంటూ చంద్రబాబు కాళ్ళ దగ్గర కొడాలి నాని ఫొటోను వేసిన ఫ్లెక్సీ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇదే రోజు సాయంత్రం స్థానిక 1వ వార్డు నాగవరప్పాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి పార్టీల నేతలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగే కే కన్వెన్షన్ ఉండడం, పెద్దఎత్తున కూటమి శ్రేణులు అక్కడికి చేరుకోవడాన్ని దృష్టిలో పెట్టుకుని భారీగా పోలీసులు మోహరించడం జరిగింది. ఇదిలా ఉండగా వైసీపీ విస్తృతస్థాయి సమావేశానికి సంబంధించి బాబు షూరిటీ-మోసం గ్యారంటీ ఫ్లెక్సీలను




నాగవరప్పాడు సెంటరుతో పాటు కే కన్వెన్షన్, పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా నిర్వహించిన బాబు షూరిటీ కార్యక్రమాన్ని మోసం గ్యారంటీ అంటూ విమర్శిస్తూ వైసీపీ శ్రేణులు పెట్టిన ఫ్లెక్సీలను చింపేందుకు టీడీపీ శ్రేణులు ప్రయత్నించాయి. పోలీసులు అడ్డుకున్నప్పటికీ నాగవరప్పాడు సెంటర్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపేశారు. ఫ్లెక్సీలతో రాజకీయం చేయడం గుడివాడకు కొత్తేమీ కాదు. గత 20 ఏళ్ళలో ఫ్లెక్సీలపై అనేక వివాదాలు కూడా నడిచాయి. కొడాలి టీడీపీని వీడి వైసీపీలో చేరిన తర్వాత సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల పేరుతో రెండు పార్టీల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటయ్యేవి. ఇరు పార్టీల్లో ఉన్న అభిమానులు వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగేది. ఆ తర్వాత ఎన్టీఆర్, వైఎస్సార్ పేరుతో ఒంగోలు జాతి ఎద్దుల పోటీలను నిర్వహిస్తూ ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు కూడా చర్చనీయాంశమయ్యే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం, ఆ పార్టీ గెల్చిన సందర్భాల్లో కొడాలి, కేసీఆర్ ఫొటోలతో గుడివాడలో ఫ్లెక్సీలు వెలిసేవి. 2024 ఎన్నికల్లో టీడీపీ, వైసీపీల మధ్య సై, సిద్ధం అంటూ రాష్ట్రవ్యాప్తంగా పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ గుడివాడలో ఇదే ఫ్లెక్సీల మధ్య అంతకు మించిన స్థాయిలో ఫ్లెక్సీల యుద్ధం నడిచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి పచ్చిన తర్వాత ఏడాది వరకు టీడీపీ, వైసీపీల మధ్య ఫ్లెక్సీల రాజకీయం కన్పించనప్పటికీ ఉన్నట్టుండి తాజాగా మళ్ళీ అదే తరహా రాజకీయం తెరపైకి కన్పించింది. ఇరుపార్టీల మధ్య జరుగుతున్న ఫ్లెక్సీల వార్ ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి.

# అభివృద్ధిలో దూసుకెళ్తున్న అందోల్ నియోజకవర్గం

## ఆరోగ్య శాఖ మంత్రి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో విద్య వైద్య రంగాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

# జగన్ రెడ్డి అంతరంగంలో ఉన్న మాటలే

## ప్రసన్న కుమార్ రెడ్డి, పేర్ని నాని మాట్లాడుతున్నారు

### తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా

**విజయవాడ రూరల్ (గొల్లపూడి), జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో శ్రీనివాస మ్యాన్షన్, అభినందన అపార్ట్ మెంట్ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక నేతలతో కలసి ఆయన పర్యటించి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) లపై దేవినేని ఉమా మహేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. 151 సీట్ల మదంతో జగన్ రెడ్డి చేసిన దుర్మార్గాలకు ప్రజలు 11 సీట్లతో వైసీపీని లేవకుండా చేశారని, "చీకట్లో కన్ను కొట్టే" తప్పుడు పనుల వల్లే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి బలి చేసేందుకే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సైలెంట్‌గా వేసెయ్యాలంటూ పేర్ని నాని పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. దేశ-విదేశాల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలతో ప్రధానమంత్రి కార్యాలయానికి, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తప్పుడు ఈమెయిల్స్ పెట్టించి, రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కుట్రలు చేసినట్లు జగన్ రెడ్డి వ్యవహరించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై



నమ్మకంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నారని ఉమా తెలిపారు.
సొంత కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించిన జగన్ రెడ్డి, తన తప్పును కప్పిపుచ్చు కోవడానికి సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు ప్రకటన ఇప్పించారని దేవినేని ఉమా ఆరోపించారు. రాష్ట్రంలో విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టాలన్నదే జగన్ వ్యూహకర్తల పన్నాగమని, సోదరి వరస అయ్యే మహిళా ఎమ్మెల్యేపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యల ను జగన్ ఖండించకుండా సమర్థించారని ఆయన విమర్శించారు. జగన్ రెడ్డి అంతరంగంలో ఉన్న మాటలే ప్రసన్న కుమార్ రెడ్డి, పేర్ని నానిలు మాట్లాడుతున్నారని ఉమా ధ్వజమెత్తారు. చంద్రయ్య గొంతు కోసినందుకే వైసీపీకి ఈ దుస్థితి పట్టిందని, కర్మ ఫలం అనుభవిస్తున్నామంటూ విజయసాయి రెడ్డి భగవద్గీత శ్లోకాలు బోధిస్తున్నాడని ఉమా విమర్శలు గుప్పించారు. సిట్ విచారణలో జగన్ దగ్గర పని చేసిన అధికారులే ఆయన గుట్టు విప్పుతున్నారని, శాసనసభపై, అంబేద్కర్ రాజ్యాంగంపై గౌరవం లేకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని జగన్ రెడ్డికి హెచ్చరికలు జారీ చేశారు. పేర్ని నాని అభ్యంతరకర వ్యాఖ్యలపై యంత్రాంగం సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దేవినేని ఉమా కోరారు. వైసీపీ నాయకుల కుట్రలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు రాష్ట్ర ప్రగతికి అడ్డంకులు సృష్టిస్తున్నాయని, కానీ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ఆయన నొక్కి చెప్పారు.

## 3వ రోజు బోదానంద స్వామి ఆశ్రమంలో

# చాతుర్మాస్య పూజలకు మంచి స్పందన

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం అంబారు పేట గ్రామంలో సద్గురు బోధా నంద స్వామి ఆశ్రమంలో చాతుర్మాస్య మహవ్రత మాస పూజలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున రావటంతో భారీ అన్నదానం నిర్వహించారు. 10వ తేదీ నుండి నాలుగు నెలల పాటు చాతుర్మాస్య పూజలు ఘనంగా జరుగుతాయని పరమార్ధ సాధన బోదానంద స్వామి ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తెలిపారు. శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సద్గురు బోధనంద స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోదానంద స్వామీజీ పాలరాతి విగ్రహము ను పూలతో ప్రత్యేక అలంకరణ చేసి అందంగా తీర్చిదిద్దారు. ఆశ్రమంలోని శ్రీకృష్ణుని మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో పలువురు దంపతులు పీటలపై కూర్చొని మహా వ్రతాలు, హెూమాలు, యాగాలు నిర్వహించారు. అంబారుపేట ఆశ్రమంలో నిర్వహిస్తున్న పూజలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.



## రాజధానికి భూములు ఇచ్చిన

# రైతులకు పాదాభి వందనం

### మాజీ హెూమ్ మినిస్టర్ వసంత నాగేశ్వరరావు

### మళ్లి విడత పూలింగ్ కు రైతులు సహకరించాలి వసంత -చంద్రబాబు తోనే అభివృద్ధి వసంత

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టతో చేసే మలీవిడత పూలింగ్ కు రైతులు సహకరించాలని మాజీ హెూం మినిస్టర్ వసంత నాగేశ్వరరావు కోరారు శనివారం మండల పరిధిలోని ఐతవరం గ్రామంలో ఆయన స్వగృహం నుండి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలకు రాజధాని రైతులు పూర్తి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆయన కోరారు విజన్ 2047 ను భావితరాల వారికి మంచి భవిష్యత్తును అందిస్తుందని పేర్కొన్నారు రాజధాని భవిష్యత్తు కోసం 40 వేల ఎకరాల భూమి అవసరమని పేర్కొన్నారు రైతులు స్వచ్ఛందంగా రాజధాని అభివృద్ధి కోసం భూములు ఇవ్వాలని కోరారు గతంలో చంద్రబాబు నాయుడు మొదటి విడత పూలింగ్ నిర్వహించి నప్పుడు ఎలా అయితే స్వచ్ఛందంగా రైతులు తమ పొలాలను రాజధాని కొరకు అందించారో అదేవిధంగా మరో మారు రైతులు త్యాగం చేయవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పెద్దపెద్ద పరిశ్రమలు రావాలని దానికి సమృద్ధిగా వనరులను కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని, హైదరాబాదు నుండి



రాజధాని లేక ఉత్త చేతులతో వచ్చామని చంద్రబాబు తన మేధస్సుతో రాజధానిని ఏర్పాటుకు అహర్నిశలు శ్రమిస్తున్నాడని కియా మోటార్స్ తదితర పరిశ్రమలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదని తెలిపారు నేడు ఎన్నో సాఫ్ట్వేర్ కంపెనీలు చంద్రబాబు మీద నమ్మకంతో రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు దానికి రాష్ట్ర పౌరులు సంయుక్తంగా మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు, గతంలో రాజధాని భూములకు 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు పేరుపేరునా పాదాభివందనం చేస్తున్నట్లు వసంత నాగేశ్వరరావు తెలిపారు గత ప్రభుత్వ పాలనలో మూడు రాజధానుల పేరిట కాలయాపన చేశారని గత ప్రభుత్వంలో చేసిన అప్పులను చంద్రబాబు తీరుస్తున్నారని గత ప్రభుత్వంలో విమర్శలు ప్రతి విమర్శలు తప్ప అభివృద్ధి జరగలేదని అన్నారు ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కి జనం మీద ఎనలేని ప్రేమ పుట్టుకు వచ్చిందని అధికారంలో ఉన్నప్పుడు పనికిరాని రైతులు నేడు అవసర పడ్డారని ఎద్దేవా చేశారు మామిడి రైతులను వైసిపి నాయకుల పరామర్శల కోసం రాష్ట్రంలో యుద్ధ వాతావరణాన్ని జగన్ మోహన్ రెడ్డి సృష్టిస్తున్నారని పేర్కొన్నారు, రాబోయే రోజుల్లో విద్యాలయాలు, పరిశ్రమలు, వైద్యశాలలు,జాతీయ అంతర్జాతీయ విమానాశ్రయాలు తదితర స్టేడియంలో కోసం తగిన భూమి కావాలని దానికి ముఖ్యమంత్రి మలి విడత పూలింగ్ ప్రక్రియ మొదలు పెట్టారని దానికి రైతులు కొందరు సుముఖతతో ఉన్న మరికొందరు వారికి లేని ఆశలను రేకెత్తించి వారిని పూలింగ్ అడ్డుపడే విధంగా చూస్తున్నారని అటువంటివారు తమ తీరు మార్చుకోవాలని పేర్కొన్నారు చంద్రబాబు తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పోలవరం ప్రాజెక్టులు మడకచిర ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకత్వం పాల్గొన్నారు.

## రేపటి నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్):** సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇంజనీరింగ్ కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి, కార్మికులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు దూసుకుపోతుంది



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో సౌమ్య చెప్పినట్లుగా సౌమ్య నియోజకవర్గంలో లేకపోయినా ఎక్కడ ఉన్నా కూడా నియోజకవర్గం మీద శ్రద్ధ తో దిశా నిర్దేశం చేస్తూ ఉన్నారు నందిగామ పట్టణం 10,9 వ వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి ప్రజలకు కరపత్రాలను పంచుతూ వారికి అందిస్తున్న పథకాలను రాబోయే కాలంలో అందించబోయే సంక్షేమం గురించి వివరించిన నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోసు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం జగ్గయ్యపేట పట్టణం లో 5వ వార్డు వైవై కాలనీలో ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను వివరిస్తూ రూపొందిం చిన కరపత్రాలను ప్రజలకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య). ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంద్ర ప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్

**కృష్ణా జిల్లా ప్రతినిధి, రిపబ్లిక్ న్యూస్**
డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ ఇంటర్మీడియట్ ప్రవేశ ప్రరీక్ష రాసి ఇంకనూ సీట్లు రాని విధ్యార్థిని విద్యార్థుల కు డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వీరపనేనిగూడెం కృష్ణ జిల్లా నందు బాలురకు బాలికల కు కలిపి 14.07.2025 న సోమవారం, కేవలం కృష్ణ జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో (బాలికలు: వీరపనేనిగూడెం, బల్లిపర్రు, చల్లపల్లి మోటూరు బాలురు : రుద్రవరం పామర్రు గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ ప్రరీక్ష రాసిన విధ్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామలో క్రైమ్ మీటింగ్ నిర్వహించిన డీసీపీ మహేశ్వర రాజు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 12 (రిపబ్లిక్ న్యూస్)**
సబ్ డివిజన్ పోలీసు లు తమ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారుఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పరిధిలో నిత్యం ఈగల్ టీంలు టాస్క్ ఫోర్స్ టీంలు




తనిఖీలు నిర్వహిస్తాయని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మహిళల భద్రత పై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని స్కూల్ మరియు కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్స్ కాలేజీలు వద్ద శక్తి టీంలు నిరంతరం నిఘా ఉంటుందని ప్రజలు తమకు ఎటువంటి సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించవచ్చని ప్రజల సమస్యలు పరిష్కరించడానికే పోలీసులు ఉన్నారని తెలిపారు అదే విధంగా ట్రాఫిక్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు ఈ క్రైమ్ మీటింగ్ లో ఏసిపి తిలక్ నందిగామ సిఐ వైవి ఎల్ నాయుడు రూరల్ సీఐ చవాన్ జగ్గయ్యపేట సిఐ నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు

# ఉప్పాడ చేనేత రంగం అభివృద్ధికి ముందడుగు

## అధ్యయనానికి త్వరలో కేంద్ర సాంకేతిక కమిటీ పర్యటన -ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 12,( రిపబ్లిక్ న్యూస్)**

దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసి చేనేత కార్మికుల జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలో ఉప్పాడ తో పాటు అనేక గ్రామాల్లో చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను ఆదుకునేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంజూరు చేసి నిధులు మంజూరు చేయాలని గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ పథకం అమలైతే రూ.15 కోట్లు నిధులు మంజూరు అవుతాయని, ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 12 కోట్లు కాగా మిగిలిన 3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు.



ఈ నిధులతో ఉప్పాడ లో చేనేత రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 700 మంది చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలుగుతున్నారు. నిధులు మంజూరు కోసం పలుమార్లు కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన కేంద్రం త్వరలో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న వీవర్స్ సర్వీస్ సెంటర్, జోనల్ డైరెక్టర్ నేతృత్వంలో సాంకేతిక కమిటీని ఉప్పాడలో పర్యటించి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. త్వరలోనే సాంకేతి కమిటీ ఉప్పాడ తదితర గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తుందని, కమిటీ నివేదిక ఆధారంగా కేంద్రం నిధులు విడుదల చేస్తుందని అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# దళిత,అక్రమానికి గురైన స్మశానం పై స్పందించిన తాసిల్దార్ కౌలేష్



**రామకుప్పం ( రిపబ్లిక్ న్యూస్ )జూలై 12** రామకుప్ప మండలం 89 పెద్దూరు గ్రామపంచాయతీ లో ఈరోజు మాదిగల స్మశాన వాటికను గౌరవనీయులైన రామకుప్పం మండల తాసిల్దార్ గారు వారి రెవెన్యూ సిబ్బంది తో 89 పెద్దూరులి గ్రామం నందు విచారణ చేసి స్మశాన వాటిక సర్వే నంబరు 430/3 భూమిని 0.04 సెండ్లను నాగరాజు %బా/రా% లక్ష్మయ్య అని అతనుఆక్రమించుకుని ఉన్నారు స్మశాన వాటికను మండల తాసిల్దార్ గారు ఆధ్వర్యంలో సదరు స్మశాన వాటికను సర్వే చేయించి అక్రమనకు గురి అయిన స్మశాన భూమిని ఆక్రమించుకున్న నాగరాజు నుండి ఎస్సీ స్మశానానికి అప్పగించడం జరిగింది ఎమ్మార్పీఎస్ నాయకులు %శ్రా% .వెంకటేష్ మాదిగ కుప్పం కో ఇంచార్జ్ , మాజీ కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ %చీ%.రాఘవేంద్ర మాదిగ, పలని మాదిగ యూత్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఈరోజు జరిగిన స్మశాన వాటిక సర్వే జరిపి స్మశాన హద్దులు గుర్తించారు అదేవిధంగా ఎస్సీ స్మశాన వాటికకు స్థలం సరిపోదని మండల తాసిల్దార్ కైలేష్ గారు,తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించి మరొక స్థలం కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మరియు టిడిపి,పంచాయతీ ప్రెసిడెంట్ లోకేష్ గ్రామ పెద్దలు మనీ, రాజబాబు, తులసి రామ్, సురేష్ ,మురళి ,నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు....

# ఏడాది పాలనలో హామీలన్ని అమలు

**: ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**: భాస్కరాపురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు విజయవంతం**

**: ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ ఉసేనయ్య**

**నందికొట్కూరు(జూపాడుబంగ్లా), జులై 12,(రిపబ్లిక్ న్యూస్)**

: ఏడాది పాలనలో హామీలన్నీ అమలు చేస్తున్నారని, రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. జూపాడుబంగ్లా మండలం, భాస్కరాపురం గ్రామంలో సుపరిపాలన - తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య పర్యటించారు. ముందుగా గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి రూ. 15 వేలు మరియు రూ. 3 వేలు ఉన్న పింఛన్ ని రూ. 4 వేలు , ఇంతే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు అన్నీ అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 5వ, 6 వ వార్డులో గత ప్రభుత్వం కక్ష సాధింపుతో సీసీ రోడ్లు, కల్వర్టులు నిర్మించలేదని సర్పంచ్ గ్రామంలో ఇళ్ళు లేని చోట కూడా సీసీ రోడ్లు వేశారని మా వార్డుల్లో రోడ్లు వేయలేదని ఎమ్మెల్యే కు పిర్యాదు చేసారు. గ్రామంలో వీధి దీపాలు రాత్రి సమయంలో వెలగడం లేదని ఎమ్మెల్యే కు వివరించారు. ఎమ్మెల్యే





స్పందిస్తూ సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు పలు సమస్యలు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉసెనయ్య, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ గుండెడ్డి మోహన్ రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి గిరిశ్వర్ రెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి,



రమణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి , రవికాంత్, కృష్ణారెడ్డి, టీడీపీ మహిళా నాయకురాలు ప్రసన్న లక్ష్మి, వార్డు మెంబర్లు స్వామన్న, పుల్లయ్య, పరిమళ, సంజన్న, శ్రీనివాసులు, స్వామన్న, బూత్ ఇంచార్జ్ వీర నారాయణ్, జయరాజు, శివ చిన్నయ్య, సహా దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గారి మనవడు యస్వంత్ రావు అంబేద్కర్ ని నగరి లో స్వాగతించిన చిత్తూర్ జిల్లా రిపబ్లిక్ పార్టీ శ్రేణులు





**చిత్తూర్ జిల్లా, నగరి మండలం 12జులై ( రిపబ్లిక్ న్యూస్ ):** ఈ రోజు తిరుత్తని బౌద్ధ సమ్మేళనలో పాల్గొనటుకై బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మనవడు యస్వంతరావు భీంరావ్ అంబేద్కర్, తిరుపతి విమానాశ్రయం నుండి పుత్తూరు నగరి మీదుగా ప్రయాణంలో భాగంగా మార్గంమధ్యలో నగరి పట్టణ కేంద్రంలో పార్టీ శ్రేణులు తో కలవడం జరిగింది, నగరి పట్టణ కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మనవడు యస్వంత్ రావు అంబెద్కర్ ని చిత్తూర్ జిల్లా రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా అధ్యక్షులు పార్థసారథి మరియు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో చిత్తూర్ బౌద్ధ విహార్ సంఘ నాయకులు వల్లత్తూర్ ఉదయ్ కుమార్, విజయ సారథి, ఓబనపల్లి కుమార్,సత్రవాడా ఉమాపతి, ఏఝ్ల నగరి దళిత్ పీపుల్స్ ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ నాయకులు గజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు, యస్వంత్ భీంరావ్ అంబేద్కర్ గారు మాట్లాడుతూ తాను తమ తాతగారు స్థాపించిన రిపబ్లికన్ పార్టీని పునర్ధరించే పనిలో భాగంగా ఆంధ్రాలో కార్యక్రమాలు మొదలుపెట్టినట్టు తెలిపారు, తమ పార్టీ పూర్తిగా బాబాసాహెబ్ అడుగుజాడలో నడవడానికి సిద్ధంగా ఉందంటూ, ప్రస్తుతం నగరి పట్టణంలోని డైయంగ్ ఇండస్ట్రీస్, (రంగు కర్మగారాలు ) వల్ల క్యాన్సర్, ప్యరలిసిస్ లాంటి జబ్బులకి సామాన్య ప్రజలు ఇబ్బందికి గుర్రవ్వడం వల్ల ఆ కార్మాగ్గరాల నుండి వెలుపడే కాలుష్య నీటిని సమర్ధవంతంగా ప్రభుత్వ యంత్రాంగం నిర్వాహన చెయ్యడంలో లోపం వల్ల ప్రజలు అవస్థలకు గురవ్వడం జరుతున్నది అంటూ, తమ రిపబ్లికన్ పార్టీ ప్రజలకు అండగా ఉంటూ వారి కోసం వారి పక్షాన ఎంతటి దూరమైనా పోరాటం చెయ్యడానికి సిద్ధంగా ఉంటునట్టు తెలిపారు.

# నేను మోనార్క్ నేను చెప్పిందే శాసనం

## రీ కౌన్సిలింగ్ ఎవరికి నష్టం ఎవరికి లాభం

**ఉమ్మడి అనంతపురం జిల్లా, ప్రతినిధి, జులై 12 ( రిపబ్లిక్ న్యూస్ ):**

సచివాలయాల గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ ల బదిలీలు రద్దు. మళ్ళీ రీ కౌన్సిలింగ్ పై సచివాలయ ఉద్యోగులు మండిపాటు. ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా సచివాలయ ఏ ఎన్ ఎమ్ లకు మళ్ళీ రీ కౌన్సిలింగ్ నిర్వహించడం అత్యంత బాధాకరం. డి ఎం హెచ్ ఓ ముడుపుల మూటకు అమ్మడబోవడంతో మళ్లీ రీ కౌన్సిలింగ్ కుట్ర జరుగుతోందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంసమైంది. సచివాలయాలలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు జరిగిన బదిలీల కౌన్సిలింగ్ నియామకపు ఉత్తర్వులు ఇదివరకే అన్ని శాఖల అధికారులు ఇచ్చారు. వందల మందితో ముడుపులు తీసుకుని వారికి అనుకూలంగా ఉన్న చోట్లకు బదిలీలు చేయించుకోవడం కోసమే రీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. సచివాలయ ఏఎన్ఎమ్ ల సాధారణ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం రాష్ట్ర సచివాలయాల శాఖ తరపున జి.ఓ.ఎం.యస్ నెం:5 విడుదల చేసిందని, అందులో చాలా స్పష్టంగా పాయింట్ నెంబర్ 8 లో ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు , వివాదాలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ.

### మంత్రి ఇలాఖాలోనే డి ఎం హెచ్ ఓ పన్నాగం

ఉమ్మడి జిల్లాలలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా ... ఏకంగా మంత్రి ఇలాఖాలోనే సచివాలయ ఏఎన్ఎమ్ లపై డీఎంహెచ్ ఓ కుట్ర పన్నాగం ... మంత్రిని బేఖాతరు చేసినట్లు కాదా ... ?

మళ్లీ రీ కౌన్సిలింగ్ ... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రేడ్ 3 ఏ ఎన్ ఎమ్ లను మానసిక సంక్షోభంలో నెట్టే ప్రయత్నమే రీ కౌన్సిలింగ్. వాటితో ఆర్థిక నష్టమే కాక ఏళ్ల తర పెండింగ్ లో ఉన్న బదిలీలు వచ్చాయనే సంతోషాన్ని, పథకం ప్రకారమే డి ఎం హెచ్ ఓ పాతరేసిందని చెప్పకనే చెప్పవచ్చు. వందల మంది గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లతో ముడుపులు తీసుకుని కుట్ర పన్నిన విషయం వాస్తవం కాదా ... ? వాటితో గ్రేడ్3 సచివాలయ ఏఎన్ఎమ్ లకు నష్టం జరగడమే కాక, బదిలీల నియామక పత్రాలను అందజేయకుండా జిల్లా కలెక్టర్ మాటలనే తుంగలోకి తొక్కి, ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖాలోనే ఇంత అన్యాయం జరుగుతున్నా ...?జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ మంత్రి గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు న్యాయం చేయలేదని, డి ఎం హెచ్ ఓ కనుసన్నల్లో జరుగుతున్న అవినీతి అక్రమాల పై నిగ్గు తేల్చకపోవడంతోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సచివాలయ ఏఎన్ఎమ్ లు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండడం గమనార్హం. ఒక్క ఉమ్మడి జిల్లా నే కాక రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో ఇదే తంతు జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్పందించలేదు. సచివాలయ ఏఎన్ఎమ్ లు ఎవరికి తమ గోడును చెప్పుకోవాలో అర్థం కాని దీనస్థితిలో ఉన్నారంటే ... ఆ పాపం ఎవరు మూట కట్టుకోవాలి. గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లతో డి ఎం హెచ్ ఓ కుమ్మక్కై గ్రేడ్ 3 ఏ ఎన్ ఎమ్ లపై కుట్ర పన్ని అన్యాయం చేసింది

### వాస్తవమే కదా ... ?

డి ఎం హెచ్ ఓ నేను మోనార్క్ ... నేను చెప్పిందే శాసనమంటూ వ్యవహరిస్తున్న తీరు సచివాలయ ఉద్యోగులను కలవర పెడుతోంది. ఏకంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాఖాలోనే డి ఎం హెచ్ ఓ పన్నాగం పైగొంతెత్తి మాట్లాడే వారే ఉమ్మడి జిల్లాలో కరువయ్యారు. అంటే ఉమ్మడి జిల్లాలో డి ఎం హెచ్ ఓ మాట తీరు శిలా శాసనమే ...?ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మధ్యతరగతి కుటుంబాలుగా జీవనం కొనసాగిస్తున్న సచివాలయ ఏఎన్ఎమ్ లకు డి ఎం హెచ్ ఓ తీవ్ర అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం ..?.

సచివాలయ ఏఎన్ఎమ్ లతోపాటు విధులు నిర్వహిస్తున్న మిగతా 9 డిపార్ట్ మెంట్ ల ఉద్యోగులకు బదిలీల నియామక పత్రాలను అందజేసి, కేవలం సచివాలయ ఏఎన్ఎమ్ లకు మాత్రమే బదిలీల నియామక పత్రాలను అందజేయకపోవడం వెనుక ఆంతర్యమేమి... ? అంటే గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ లకు ఒక న్యాయం ...? సచివాలయ గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు మరొక న్యాయమా ...?సాటి కిందిస్థాయి ఉద్యోగులపై , తోటి పై స్తాయి ఉద్యోగులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారే తప్ప ... ?

తోటి ఉద్యోగులను, ఉద్యోగస్తులుగా చూసే ధోరణి , సహుద్యోగులకు మింగుడు పడడం లేదని అర్థమవుతుంది. అంటే జిల్లా వైద్యాధికారి గ్రేడ్ 2 ఏఎన్ఎమ్ ఉద్యోగులను,గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ ఉద్యోగులను విభజన చేసి శాసించు, పాలించు అన్నట్లుగా వర్గాలను ఏర్పరచారా ...?

ఆ కుట్రలో భాగమేనా... మళ్లీ రీ కౌన్సిలింగ్ ... ? రీ కౌన్సిలింగ్ తో డీఎంహెచ్ ఓ గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లపై టార్గెట్ రీచ్ అయ్యేనా ... ?

రీ కౌన్సిలింగ్ ఎవరికి లాభం ఎవరికి నష్టం

సచివాలయాలలోని తొమ్మిది డిపార్ట్మెంట్లలో ఉద్యోగుల బదిలీలు సజావుగా జరిగాయి. అయితే వారందరికీ డీఎంహెచ్ ఓ న్యాయం చేసినట్లే కదా అయితే సచివాలయ గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి దాదాపుగా పది రోజులు



పైన కావస్తున్నా బదిలీల నియామక పత్రాలను ఇవ్వకుండా మళ్లీ రీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. అందువల్ల గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు డి ఎం హెచ్ ఓ అన్యాయం చేసినట్లే కదా ...?

నష్టపోయింది కూడా గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లే కదా....

గ్రేడ్ 3 ఏఎన్ఎమ్ లకు మళ్లీ రీ కౌన్సిలింగ్ న్యాయం చేకూరుస్తుందా ... ? అన్నది ప్రశ్నార్థకమే.

# దేశానికి దిశా నిర్దేశం చేయనున్న తెలంగాణ

## బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు
## బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా సంబరాలు




**ఆదిలాబాద్ జిల్లా జూలై 12 (రిపబ్లిక్ న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయానిన్ని హర్షిస్తూ బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు జనాభా ధమాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడంచారిత్రాత్మక నిర్ణయం అని, ఇది దేశని రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు బిజెపి బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని, చట్టసభల్లో బీసీ స్థానాలు పెంచే విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, యల్ల ఇంద్రారెడ్డి, సుద్దుల అరుణ్ రెడ్డి, చెట్లపల్లి అనిల్, కసిరే పోతన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రాహార, షేక్ షాకీర్, దయాకర్, భోజన్న, రాజశేఖర్, హసిబ్, మహమ్మద్ అబుద్, రహీముద్దీన్ ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు, డిసిసి ప్రధాన కార్యదర్శి,జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే గారి స్వగృహంలో వారి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి %ఐజజ% ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్:** కల్హేర్ మండలం ఖానాపూర్ (K) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు మరియు జయశ్రీ రెడ్డి దంపతులు..శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దయవలన నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండి సంతోషంగా జీవించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహా రెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ధర్మారం ఎస్సైగా ఎం ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 12 (రిపబ్లిక్ న్యూస్)** ధర్మారం ఎస్సైగా ఎం ప్రవీణ్‌కుమార్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ గతంలో పనిచేసిన ఎస్సై శీలం లక్ష్మణ్ ను ఈనెల 8 న రామగుండం కమిషనరేట్ వీఆర్ కు బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్ వీఆర్ లో ఉండి మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ కు అటాచ్డ్ గా ఉన్న ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ ను ధర్మారం మండలానికి బదిలీ చేశారు. దీంతో ఆయన శనివారం ధర్మారం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించగా తోటి పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

## నారాయణఖేడ్ పట్టణంలో పట్టపగలే మొబైల్ షాప్ లో మొబైల్ చోరీ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ర్యాకల్ రోడ్ వద్ద గల ఎంఏ మొబైల్ షాప్ లో పట్టపగలే మొబైల్ చోరీ జరిగింది. షాప్ యజమాని వాపోవడంతో తెలుస్తున్న వివరాల ప్రకారం, షాప్ లో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి సుమారు రూ. 22,000 విలువగల వన్ప్లస్ మొబైల్ ఫోన్ ను అపహరించి పరారయ్యాడు. దొంగతనంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## సంగారెడ్డిజిల్లా లో సీపీఐ పార్టీ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి
### సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ లోని సంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజల కొరకు నిరంతరం పనిచేస్తుందని చెప్పేసి కష్టజీవుల కోసం పార్టీ పనిచేస్తుందని ఆయన కొనియాడారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
### సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, కాంగ్రెస్ పరిగి ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశంలో పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూరాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాట్ ఎలా కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో బైక్ దొంగలు అరెస్ట్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవవర్గం లో బైకులను దొంగలించి దొంగను అరెస్టు చేసినట్లు సైదా నాయక్ తెలిపారు. జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటకకు చెందిన ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకొని,13 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డిలో బైక్ లను చోరీ చేసినట్లు వివరించారు.

## సంగారెడ్డిజిల్లా లో 14న తార కళాశాలలో జాబ్ మేళా ప్రిన్సిపల్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి పట్టణ కేంద్రంలోసంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ సహకారంతో జాబ్ మేళా జరుగుతుందని చెప్పారు. డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 94410 69020 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై13రిపబ్లిక్ న్యూస్** జాహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ అన్నారు. జహీరాబాద్ లో కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్పారు. అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

## చట్ట సభల్లో యాదవులకు ప్రాధాన్యత దక్కించుకునే వరకు ఉద్యమిద్దాం
### యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**రాయికల్. జూలై 12.( రిపబ్లిక్ న్యూస్)** అత్యధిక జనాభా ఉన్న కులాల్లో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు జనాభా దమాషా ప్రకారం చట్ట సభల్లో యాదవులకు ప్రాధాన్యత దక్కే వరకు పోరాటం చేస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో యాదవ సంఘ సమావేశం జరగగా ఇట్టి సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామంజనేయులు యాదవ్ పంచతి శంకర్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం మూటపల్లి గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 19 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ..ఈ కార్యక్రమంలో..గోనే నరేష్, దానవేణి రాజు, గోనే రాజ మల్లయ్య, గోనే సోమయ్య, గోనే మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సత్కరించారు



**రాయికల్. జూలై 12.( రిపబ్లిక్ న్యూస్)** స్థానిక ఎమ్మెల్యే గారిని సన్మానించి అట్రాసిటీ సమస్యలు విన్నవించి త్వరగా పరిష్కరించాలని వినతి ఈరోజు స్థానిక ఎమ్మెల్యే జగిత్యాల్ డాక్టర్ సంజీవ్ కుమార్ గారిని కలిసి ఆదివాసి దళిత ఎస్టిఎసి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు ఈరోజు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నష్టాలను తమ దృష్టికి తీసుకువచ్చి స్థానికంగా నివసించే దళిత గిరిజనుల సమస్యల పట్ల ప్రస్తావన తీసుకొచ్చి వారికి విన్నవించడం జరిగింది ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కమిటీ జిల్లా మెంబర్స్ టీవీ సూర్యం నక్క అశోక్ బొల్లి కిషన్ న్యాయవాది మరియు పురుషాంగ వేణు ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ అట్రాసిటీ మీటింగ్ రోజు చర్చించిన విషయాలు సత్వరం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే దిశగా తమరు ప్రయత్నించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ టి ఎస్ సి లో ఉన్న ప్రతి సమస్యపై తనకు అవగాహన ఉందని తాను పరిష్కారం దృశ్య చర్యలు తీసుకుంటానని మరియు ఇట్టి సమస్యలపై మంత్రి గారితో మాట్లాడతానని రాజరంపల్లి గ్రామంలో జరగబోవు కార్యక్రమాలకు హాజరవుతానని కానీ ఫేక్ కేసుల పట్ల కొంత అవగాహన కలిగి అనవసరమైన కేసులు పెట్టవద్దని మరియు నిజమై కేసుల్లో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు

ప్రజా రిపబ్లిక్

ఆదివారం 13 జులై 2025

## ఆల్ ఇండియా ఐడీల్ టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక




**నంద్యాల.. జులై..12 (రిపబ్లిక్ న్యూస్):** ఏ.ఐ.ఐ.టి.ఏ.(ఆల్ ఇండియా ఐడీల్ టీచర్స్ అసోసియేషన్)నంద్యాల జిల్లా ఎన్నికలలో నంద్యాల జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ సలీం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి మహమ్మద్ ఇర్ఫాన్ జిల్లా ట్రెజరర్ గా అబ్దుల్ రహీం జిల్లా ఉపాధ్యక్షులుగా షుకుర్జిల్లా జాయింట్ సెక్రటరీగా కరిముల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా హుస్సేన్ జాకీర్ షోయబుజమా ని మౌఖిక ఓటింగ్ సిస్టం ద్వారా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలలో వెలుగోడు బనగానపల్లె నందికొట్కూరు నంద్యాల యూనిట్లు పాల్గొన్నాయి ఎన్నికల నిర్వాహణాధికారిగా రాష్ట్ర అధ్యక్షులు చాంద్ బాషా అబ్జర్వర్ గా సెక్రటరీ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.ఎన్నికల అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ జిల్లా వ్యాప్తంగా ఐటా యూనిట్ల బలోపేతానికి కృషి చేయాలని , ఎడ్యుకేషన్ విత్ క్వాలిటీ అండ్ వాల్యూస్ మోటో తో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులలో విలువలతో కూడిన గుణాత్మక విద్యతో మంచి సమాజ నిర్మాణంలో ఐట తన వంతు పాత్రను పోషించేలా తమ వంతు కృషి చేయాలని చర్చించడం జరిగింది.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని కోరుతూ 12-07-2025వ తేదీ అర్థరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె.





**నంద్యాల.. జులై..12 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో అన్ని పురపాలక సంఘాల పరిధిలో ఏపిసివోస్ నందు పనిచేయుచున్న ఇంజనీర్ సెక్షన్ కార్మికులకు (నాన్ పిహెచ్ కార్మికులకు) ఇస్తున్నటువంటి వేతనాలను తక్షణమే 26 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే స్కిల్ట్, సెమీ స్కిల్ట్, టెక్నికల్, నాన్ టెక్నికల్ క్యాటగిరీల వారీగా వేతనాలను ఇవ్వాలని, కార్మికులకు తల్లికి వందనం మరియు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత నెల రోజులుగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలలో తెలుపగా తేది: 28-06-2025 న గౌరవనీయులు సి%డ%డి.ఎమ్.ఏ. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వద్దేశ్వరము వారు జే.ఏ.సి నాయకులతో రాష్ట్ర ప్రభుత్వము వారు ఇంజనీర్ సెక్షన్ కార్మికులకు జీతాలు పెంపు విషయములో సానుకూలముగా వున్నారని త్వరలోజరుగు క్యాబినేట్ మీటింగ్ నందు చర్చించి అనుకూల నిర్ణయము ప్రకటిస్తారని తెలిపియున్నారు. అందు పై జీతాలు పెంపు విషయములో మరియు ఇతర డిమాండ్లు పరిస్కరించు విషయములో త్వరితగతిన నిర్ణయాము తీసుకోవాలని లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తముగా 12-07-2026వ తేదీ అర్ధరాత్రి నుండి రాష్ట్ర పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు వెళతామని తెలియజేయడమైనది. అందు పై తేది 9-7-2025 3. జరిగిన క్యాబినేట్ మీటింగ్ నందు యెటువంటి నిర్ణయము తీసుకొనలేదు. కావున 12-7-2025వ తేదీ అర్ధరాత్రి నుండి రాష్ట్ర పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు వెళుతున్నామని తెలియజేశారు.

# అతివేగం అత్యంత ప్రమాదకరం

### ప్రతి శనివారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ

### ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి

**నంద్యాల క్రైం, జూలై 12, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతి శనివారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న
కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలతో నంద్యాల , ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు డిఎస్పి వార్లు నాయకత్వంలో వారి వారి సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి.

**ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ముఖ్యమైన చర్యలు**

సిరివెళ్ళ సీఐ %-% హైవేపై ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, అలాగే ప్రయాణ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై %-% అహోబిలం బైపాస్ వద్ద ప్రయాణికులకు హెల్మెట్ అవసరం, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై సూచనలు అందించారు. చాగలమర్రి ఎస్సై %-% స్థానిక విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, అలాగే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపినపుడు తీసుకునే చట్టపరమైన చర్యలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. రుద్రవరం ఎస్సై %-% గ్రామస్తులకు హైవేపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరం అనే విషయంపై అవగాహన కల్పించారు. బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈర్నపాడు



గ్రామం నందు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ క్రైమ్ నేరాలు,మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున్ రెడ్డి, రమణయ్య వారి సిబ్బందికి సహాయంతో వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు ,ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్లపై అవగాహన కల్పించడం జరిగింది. ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణ కేంద్రంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ ,మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై అవగాహనతో పాటు సైబర్ క్రైమ్, ఫోక్సో కేసులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం ప్రయాణ సమయంలో పాటించవలసిన భద్రతా జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ప్రత్యేక హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.

## అన్ని వర్గాల సంక్షేమ నికి కూటమి ప్రభుత్వం కృషి

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### పాణ్యం మండలంలోని తోగార్చిడు సుపరిపాలన లో ఇంటింటి ప్రచారం,గ్రామ గ్రామన ఆత్మీయ పలకరింపు.

**పాణ్యం ,ప్రతినిధి,జులై,12 (ప్రజారిపబ్లిక్ న్యూస్ ),**



అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పదేపదే చెపుతుంటారు
పాణ్యం మండలం,లోని తోగర్చేడు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంచడం జరిగింది. రాబోయే 4 ఏళ్లలో ప్రజలకు మరింత సుపరిపాలన అందిస్తూ, పాణ్యం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మండల,నాయకులు రామిరెడ్డి,జనార్ధన్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, జయరామి రెడ్డి,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గౌరు అభిమానులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# రైతులు నీటిని వృధా చేయరాదు

**..రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి,మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**జిల్లాలో రైతులందరికీ సాగునీరు అందిస్తాం..**

**సీజనల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి..**

**రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి..జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**









**నంద్యాల, జులై..12 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునూరు అందించి రైతుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు
రాష్ట్ర న్యాయ, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో(ఖరీఫ్: 2025-26), జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎండి ఫరూక్ లు మాట్లాడుతూ..ఖరీఫ్, 2025-26, సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సాగునీరు అందించి వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఏదైతే ఈ సీజన్ కు ఇవ్వవలసిన నీరు కేసీ కెనాల్, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగా ప్రాజెక్టుల ద్వారా మిగతా ప్రాంతాలలో ఎక్కడెక్కడ నీరు వదలాలి అనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఆదేశాల మేరకు..రైతులు సూచనల మేరకు ఈరోజు అర్ధరాత్రి నుంచి ఎస్ఆర్బిసి, కెసి కెనాల్, తెలుగు గంగా మిగతా ప్రాజెక్టులన్నింటికీ నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న రైతులందరూ ఉన్న నీటిని వృధా చేయకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి వచ్చే రబి సీజన్ వరకు నీరు ఉండే విధంగా రైతులు అవసరమైన పంటలను సాగు చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు వస్తున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు సీజనల్ పంటలపై దృష్టి పెట్టాలన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే పార్టీ అన్నారు. భగవంతుని దయవల్ల 20 రోజులు ముందుగానే నీటిని విడుదల చేయడం జరుగుతుందని గత 15 సంవత్సరాల నుంచి ఎప్పుడు ఇలా జరగలేదన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ముందస్తు ఆలోచన వల్ల రైతులకు నీరు వదిలే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నేడు ఐఎ బి సమావేశంలో ముఖ్యంగా వాటర్ యూజర్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా వచ్చిన తర్వాత వారి పర్యవేక్షణలోనే నీటికి సంబంధించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉండే రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రతి రైతు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని ఇలాంటి మంచి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో రాయలసీమ ప్రాంతానికి పుష్కలంగా నీరు తెప్పించింది ఎన్టీ రామారావు గారు, తర్వాత చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ.... నీటిపారుదలశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు సంబంధించిన నీటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. నంద్యాల జిల్లాలో ఏఐబి సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రైతులు తెలియజేసిన సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.... ఆళ్లగడ్డ కేసీ కెనాల్ కాలువ మీద శిల్ప వెంచర్ వేసి ఇరిగేషన్ ల్యాండ్ ను దుర్వినియోగం చేయడం జరిగిందని వెంచర్ వేసిన వారిపై ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో లస్కర్ల




సిబ్బంది కొరత వల్ల రైతులకు సక్రమంగా నీరు అందించలేకపోతున్నామని లస్కర్ల పోస్టులను భర్తీ చేసి సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఇరిగేషన్ అధికారులు రైతులతో సోదర భావంతో మెలిగి రైతులకు సంబంధించిన నీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సాగు నీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com